# దేవుడు నమ్మదగిన వాడు

**స్తుతి**— దేవుడు ఏమైయున్నాడో దానిని బట్టి, దేవుని యొక్క గుణగణాలను బట్టి, ఆయన నామమును బట్టి, ఆయన స్వభావమును బట్టి ఆయనను స్తుతించుదాము
**దేవుని గుణగణాలు**: **దేవుడు నమ్మదగిన వాడు**
**నిర్వచనము**: విశ్వసింపదగినవాడు, మార్పులేని వాడు, నమ్మదగిన వాడు మరియు మనకు ఆధారమైయున్నవాడు
**లేఖన భాగములు**: కీర్తనలు 33:4, కీర్తనలు 145:13, విలాపవాక్యములు 3:22-24

**పాపములు ఒప్పుకొనుట**— మౌనముగా దేవుని యెదుట మన పాపములను ఒప్పుకుందాము. మనము మన పాపములను ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. 1 యోహాను 1:9

**కృతజ్ఞతలు చెల్లించుట**— దేవుడు చేసిన ప్రతి కార్యమునకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదాము. ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. 1 థెస్సలొనీకయులు 5:18

**మధ్యవర్తిత్వము**— ఇతరుల తరుపున ప్రార్థించుటకు దేవుని వద్దకు వద్దాము
**మన స్వంత పిల్లల కొరకు**— ఒక్కొక్క తల్లి ఒక్క బిడ్డ కొరకు ప్రార్థించాలి. మొదట దేవుని వాక్యాన్ని పెట్టి ప్రార్థించాలి ఆ తరువాత వారియొక్క ప్రత్యేకమైన ప్రార్థనావసరత కొరకు ప్రార్థించాలి.
**లేఖన భాగము**: దేవా, సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు తనకు సంభవింపలేదని, నీవు నమ్మదగిన దేవుడవని _______ తెలుసుకొనును గాక. సహింపగలిగినంత కంటే ఎక్కువగా నీవు శోధింపబడనీయవు. సహింపగలుగుటకు నీవు శోధనలోకూడా తప్పించుకొనుమార్గము కలుగజేయువాడవని ________ తెలుసుకొనునుగాక (1 కొరింథీ 10:13)

- మొదటి తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత:
- రెండవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత:
- మూడవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత:

**ఉపాధ్యాయులు / పాఠశాల సిబ్బంది**— ఈ క్రింది వాక్యమును పెట్టి ప్రార్థించండి
**లేఖన భాగము**: _______చీకటిలోనుండి వెలుగులోనికి సాతాను అధికారమునుండి దేవునివైపునకు తిరిగి, నీయందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరువుము దేవా! (అపోస్తలులుల కార్యములు 26:18)

**పాఠశాల యొక్క అవసరతలు**

1. మీ పాఠశాలలో ఆత్మీయ ఉజ్జీవము కొరకు మరియు ఆధ్యాత్మిక మేల్కొలుపు కొరకు ప్రార్థించండి.
2. మీ పాఠశాలలో టీచర్లు మరియు విధ్యార్థులయొక్క క్షేమము కొరకు ప్రార్థించండి.
3. మీ పాఠశాలలోని ఇతర ప్రార్థానావసరతల కొరకు ప్రార్థించండి.

**ప్రార్థించే తల్లుల అవసరతలు**

1. ప్రపంచములో ఉన్న ప్రతి పాఠశాల ప్రార్థన చేత కప్పబడాలి మరియు ప్రార్థించే గుంపులు నిలకడగా ఉండాలని ప్రార్థించండి.
2. ఈ పరిచర్య దేవుని కాపుదలలో ఉండునట్లు, మరియు పవిత్రతతోను, ఐక్యతతోను ఉండునట్లు ప్రార్థించండి.
3. ఈ పరిచర్యలో అనేకమైన ప్రార్థించే గుంపులను సన్నద్ధము చేయడానికి, అనేక దేశాలకు ఈ పరిచర్య చేరుటకు మరెంతో మంది దాతలు ఈ పరిచర్యలో పాలిభాగస్తులవుటకు ప్రార్థించండి.

**ప్రార్థనా సహవాసంలో మనము ప్రార్థించే ప్రతి అంశము ఈ సహవాసములోనే గుప్తముగా ఉంటుంది!**

Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్
momsinprayer.org